# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)

**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్**

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.

సర్క్యులర్ నెం.9/2018 తేది. 27-03-2018

కామ్రేడ్!

తెలంగాణ రాష్ట్ర 3వ సర్కిల్ కార్యవర్గ సమావేశములు తేది. 17-01-2018న వరంగల్ పట్టణములో జరిగినవి. వాటిని నిర్వహించటానికి సహకరించిన వరంగల్ జిల్లా కార్యదర్శి మరియు వారి సభ్యులకు సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియజేస్తుంది.

(1) ఎన్.ఎఫ్.టి.ఇ., బి.ఎస్.ఎన్.ఎల్. 5వ అఖిల భారత మహాసభలు పంజాబ్‌లోని అమృత్‌సర్ పట్టణంలో తేది. 14-03-2018 నుండి 16-03-2018 వరకు జరిగినవి. దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి 3000లకు పైగా ప్రతినిధులు హాజరైనారు. మన రాష్ట్రం నుండి 139 మంది ప్రతినిధులు హాజరైనారు. (హైదరాబాద్ -51, నిజామాబాద్ - 24, కరీంనగర్ -14, అదిలాబాద్ -1, ఖమ్మం -18, సంగారెడ్డి -22, వరంగల్ -9). మొదటి రోజు అనగా తేది. 14-3-2018 న జెండా ఆవిష్కరణ తరువాత బహిరంగ సభ ప్రారంభమైనది. కా॥ అమర్ జీత్ కౌర్, జనరల్ సెక్రటరీ ఎ.ఐ.టి.యు.సి. (AITUC) గారు దేశ, అంతర్జాతీయ, రాజకీయ, సామాజిక, ఆర్థిక స్థితిగతులపై సుదీర్ఘమైన ప్రసంగము చేసినారు. అదే విధంగా దేశంలో కార్మికుల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టినారు. కార్మికుల ప్రయోజనాలు మరియు హక్కులను కాపాడుటకు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఆమె వాగ్దాటిని విన్న వారు కార్మికుల పట్ల ~~ఆమె~~ యొక్క అంకిత భావాన్ని గ్రహించారు. ఆ తరువాత ఎ.ఐ.బి.ఎస్.ఎన్.ఎల్. ఇ.ఎ, స్నేహ (ఐ), బి.ఎం.ఎస్., సేవా బి.ఎస్.ఎన్.ఎల్, ప్రధాన కార్యదర్శులు బి.ఎస్.ఎన్.ఎల్.లో జరుగుచున్న పరిణామాలను గూర్చి ప్రసంగించారు. బి.ఎస్.ఎన్.ఎల్.ఇ.యు. ఆల్ ఇండియా అధ్యక్షులు, ఎఫ్.ఎన్.టి.ఓ. కోశాధికారి, బి.టి.ఇ.యు.కు సంబంధించిన ఆల్ ఇండియా ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు టిప్పు ప్రధాన కార్యదర్శులు ప్రసంగించినారు. 34 సర్కిళ్ళకు గాను 32 మంది సర్కిల్ కార్యదర్శులు ప్రసంగించినారు. చివరిలో కా॥ చందేశ్వర్ సింగ్ ప్రధాన కార్యదర్శి గారు అన్ని సమస్యలపై వివరణ ఇచ్చినారు. ఈ సమావేశాలకు కా॥ ఇస్లామ్ అహ్మద్ గారు అధ్యక్షత వహించినారు. ఈ సమావేశాలలో చెక్ ఆఫ్ సిస్టమ్, 3వ వేతన ఒప్పందము, సి.డి.ఎ. రూల్ 55 ॥బి, డి.సి.ఆర్.జి. పెంపు గూర్చి. టవర్ కార్పోరేషన్‌కు వ్యతిరేకంగా, పెన్షన్ కంట్రిబ్యూషన్‌మ గూర్చి, మల్టీ టాస్కింగ్ క్యాడర్ల నేర్పరుచుట గురించి, పెన్షన్ రివిజన్ జరుపుట గూర్చి మరియు స్టాగ్నేషన్‌ను తీసివేయుట గూర్చి తీర్మానాలు ప్రతిపాదించారు. 2018-2021కి గాను ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగినవి. కా॥ ఇస్లాం అహ్మద్ అధ్యక్షులుగా, కా॥ చందేశ్వర్ సింగ్, జనరల్ సెక్రటరీగా, కా॥ కె.ఎస్. శేషాద్రి డిప్యూటీ జనరల్ సెక్రటరీగా, కా॥ ఎ. రాజమౌళి కోశాధికారిగా, ఎన్నికైనారు. అదే విధంగా ఆల్ ఇండియాలో 19 మందిని ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించినారు. తెలంగాణ రాష్ట్రం నుండి కా॥వి.కె. ముత్తు, హైదరాబాద్ గారు ఆల్ ఇండియా ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించబడ్డారు.

కా॥సుర్జీత్ సింగ్ సర్కిల్ కార్యదర్శి పంజాబ్, కా॥ బావా జిల్లా కార్యదర్శి అమృత్ సర్ మరియు పంజాబ్ కామ్రేడ్లు సమిష్టిగా పనిచేసి ఏ అడ్డంకులు లేకుండా వచ్చిన అతిధులకు చక్కటి వసతులు కల్పించి, అందరి మన్ననలను పొందారు. వారందరికి తెలంగాణ సర్కిల్ తరపున విప్లవాభివందనాలు తెలియజేస్తున్నాము. ఈ సమావేశాలు మరువలేనివి.

(2) 3వ వేతన రివిజన్‌పై పరిస్థితి- ఆల్ యూనియన్స్/అసోసియేషన్స్ నాయకులు తేది. 24-2-2018న కమ్యూనికేషన్ల మంత్రి గారిని కలిసిన పిదప డి.ఒ.టి. సెక్రటరీ గారు డి.పి.ఇ. కార్యదర్శికి ఒక ఉత్తరం వ్రాశారు. దానిలో అఫర్డ్ డెబులిటీ క్లాజ్ (clause) మినహాయింపుపై అభిప్రాయాన్ని చెప్పమని కోరారు. అది వచ్చిన తర్వాత డి.ఒ.టి. సెక్రటరీ గారు ఒక నోట్ తయారు చేసి మంత్రి గారి ద్వారా కేంద్ర క్యాబినేట్‌కు పంపి దాని ద్వారా అఫర్డెబులిటీ క్లాజ్‌ను మినహాయింపు చేయించిన తర్వాత 3వ వేతన సవరణపై సంప్రదింపులు జరుగుతాయి. గ్రహించాలి.

(3) తేది. 24-2-2018న మన మంత్రి గారు కొత్తగా వస్తున్న టవర్ కంపెనీ బి.ఎస్.ఎన్.ఎల్. సబ్సిడరీగా ఉంటుందని చెప్పినారు. కానీ ఇప్పుడు బి.ఎస్.ఎన్.ఎల్. నుండి వేరు చేయాలనే ఆలోచన వచ్చి దాని దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. అదే జరిగితే బి.ఎస్.ఎన్.ఎల్. అస్థిత్వానికి పెద్ద దెబ్బ, అంటే బి.ఎస్.ఎన్.ఎల్.ను ముక్కలు ముక్కలుగా చేసి మూసివేయాలనే ప్రయత్నము జరుగవచ్చును.

(4) 1. తేది. 28-1-2018న జె.ఇ. పరీక్షలో కొన్ని ప్రశ్నలు ఔట్ ఆఫ్ సిలబస్ అని, కొన్ని జవాబులు తప్పుగా ఉన్నాయని కేంద్ర యూనియన్ డైరెక్ట్ (హెచ్.ఆర్) జి.ఎం. (రిక్రూట్‌మెంట్)తో చర్చించినది. వాటిని తేల్చుటకు ఎక్స్పర్ట్ కమిటీని వేస్తామని చెప్పారు. మనము లేవనెత్తిన అంశాలు నిజమైతే, పరీక్ష వ్రాసిన వారికి కొంత లాభం జరుగును.

2. జె.ఎ.ఒ. పరీక్షకు రిక్రూట్‌మెంట్ రూల్స్ సవరించడానికి మేనేజ్‌మెంట్ ఒప్పుకున్నది. అదే విధంగా జె.టి.ఓ. ఆర్.ఆర్, జె.ఇ.ఆర్.ఆర్ మరియు టి.టి. ఆర్.ఆర్.లో కూడా మార్పులు తేవడానికి కేంద్ర యూనియన్ చర్యలు మొదలు పెట్టింది.

(5) 24-3-2018న జరిగిన 2వ సర్కిల్ కౌన్సిల్ సమావేశములో టి.ఒ.ఎ. క్యాడర్ నుండి సీనియర్ టి.ఒ.ఎ. క్యాడర్‌కు రావడానికి పరీక్ష జూన్/జూలై నెలలో జరుపుటకు సర్కిల్ మేనేజ్‌మెంట్ అంగీకరించినది. మరియు బి.ఎస్.ఎన్.ఎల్.లో రిటైర్డ్ అయ్యే అఫీషియల్‌కు రిటైర్‌మెంట్ రోజున అతని సర్వీస్ బుక్ జిరాక్స్ కాపీని ఇవ్వాలని కోరగా, దానికి కూడా మేనేజ్ మెంట్ సూచనా ప్రాయంగా అంగీకరించినది.

(6) 2015-16 సం॥నికి పి.ఎల్.ఐ.(బోనస్) గూర్చి ఒక సమావేశము మాత్రమే జరిగినది. రెండో సమావేశములో గత మూడు సంవత్సరముల రెవెన్యూ వివరాలు పరిశీలించిన తర్వాత ఒక నిర్ణయం జరుగగలదు.

(7) ఆల్ ఇండియత సమావేశాలలో యూనియన్ చందా రూ. 44/-లుగా నిర్ణయించారు. (ఆల్ ఇండియా - రూ.14/-, సర్కిల్ - రూ.15/-, జిల్లా - రూ.15/-, బ్రాంచ్ వారికి జిల్లా షేర్ నుండి రూ. 5/-లు ఇవ్వాలి (ప్రతి సభ్యుడు, ప్రతి నెల).

(8) తేది. 08-3-2018న కార్పోరేట్ ఆఫీస్ ఎక్సెస్ / వాంగ్‌ఫుల్ రికవరీపై వివరణ ఇచ్చింది. దీని ప్రకారము తేది. 06-2-2014కు ముందు గా జరిగిన కేసుల విషయంలో సి.జి.ఎం.టి. గారు, నిర్ణయించి అమలు పర్చాలి. అటువంటి కేసులు తక్కువగా ఉన్నవని తెలిసింది. కావున జిల్లా కార్యదర్శులు దీనిపై వివరాలు తెలియచేయాలి. (లెటర్ నెం.1-6/2016-పి.ఎ.టి.(బి.ఎస్.ఎన్.ఎల్) తేది. 08-3-2018)

(9) తేది. 15-2-2018న ఇచ్చిన ఆర్డర్ ప్రకారము ఆర్థోపెటికల్లీ హ్యాండీ క్యాప్డ్ అఫిషియల్స్‌కు ఇచ్చే ట్రాన్స్‌ఫోర్టుఅలవెన్సును రెట్టింపు చేస్తూ ఆర్డర్లు వచ్చినవి. (లెటర్ నెం. 15-1/2014-పి.ఎ.టి.(బి.ఎస్.ఎన్.ఎల్) తేది. 15-2-2018)

(10) 15-2-2018న కార్పోరేట్ ఆర్డర్ ప్రకారము గుర్తింపు కలిగిన యూనియన్లకు సర్వీసు టెలిఫోన్ ఇస్తూ దానికి ఎస్.టి.డి/బ్రాడ్ బ్యాండ్ ఫెసిలిటీని కల్పించాలని తెలిపింది. మరియు ఇది రెంట్ ఫ్రీ కనెక్షన్‌గా గుర్తించాలి. దీనిని జిల్లా కార్యదర్శులు గుర్తించాలి. (లెటర్ నెం. 21-01/17-పి.హెచ్.ఎ. తేది. 15-2-2018).

**వందనములతో...**

భవదీయుడు

(ఎ. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్
హైదరాబాద్.

**ఎన్.ఎఫ్.టి.ఇ. - జిందాబాద్ / కార్మికుల ఐక్యకత - వర్థిల్లాలి / బి.ఎస్.ఎన్.ఎల్. లాంగ్ లీవ్**